మహిళా పోలీసు అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

సవాళ్లను అధిగమిస్తేనే సాధికారత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీసులు, భరోసా, సఖి, సిబ్బందిని ఎస్పీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. జిల్లా పోలీసు శాఖలో, పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. మహిళలు సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డీపీవో ఏవో ఫర్హాన, భరోసా కో-ఆర్డినేటర్ మానస, సఖి కో-ఆర్డినేటర్ గాయత్రి, ఎస్సై శ్రీలత, జిల్లా పరిధిలోని వివిధ విభాగాల మహిళ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు

మంగపేట, మార్చి 7 : మండల కేంద్రంలోని పలు చోట్ల శుక్రవారం సాయంత్రం తెలంగాణ ట్రైబుల్ యూత్ అసోసియేషన్ పేర మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. ''శాంతియుత జీవన విధానం మన హక్కు..అనుమానితుల సమాచారం ఇద్దాం.. పోలీసులకు సహకరిద్దాం.. మనబంగారు భవిష్యత్‌కై కలిసికట్టుగా అడుగులు వేద్దాం.. మావోయిస్టులు వద్దు.. అభివృద్ధి ముద్దు''..అని పోస్టర్లలో పేర్కొన్నారు. కాగా ఈ పోస్టర్లు ఎవరు వేసి ఉంటారని స్థానికంగా చర్చ జరుగుతున్నది.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! శ్రీమతి అబ్బు మానస, భర్త: రవీందర్ రెడ్డి గారు ఆడెపు రాజు, తండ్రి: రామచంద్రయ్య గారి నుండి కొనుగోలు చేసినటువంటి ఖాళీ స్థలం యొక్క ప్లాట్ నెంబర్ 6, 116.00 చ. గజములు గల సర్వే నెంబర్. 1250/C, 1251/C, ములుగు గ్రామం, మండలం మరియు జిల్లాలో గల దాని దస్తావేజు నెంబరు 1827/2017, తేది: 29-06-2017 ద్వారా దిగువ తెలుపబడిన షెడ్యూల్ హద్దులతో కూడినది కొనుగోలు చేసినారు. కాని దాని యొక్క పూర్వపు అసలు దస్తావేజు నెంబరు 146/2010, తేది: 24-02-2010 బండారి సారంగపాణి మరియు బండారి నారాయణ తండ్రి: రాజయ్య, వీరి తరుపున జీపీఏ: ముక్కు సుబ్బారెడ్డి, తండ్రి: కృష్ణ రెడ్డి గార్లు రిజిస్ట్రార్ దస్తావేజు ద్వారా చిర్ర రాములు, తండ్రి: ఓదేలు గారికి రిజిస్ట్రేషన్ చేసినారు. అట్టి రిజిస్ట్రార్ దస్తావేజు ఎక్కడో పోయినది అని తెలుపుతున్నారు. అట్టి దస్తావేజు ఎవ్వరి వద్ద అయినా ఉన్నా మరియు అట్టి ఆస్తిపై ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోపు లిఖిత పూర్వకముగా అభ్యంతరములు తెలుపవలెను. సరైన కాలంలో అభ్యంతరములు రానిచో LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వరంగల్ బ్రాంచ్ వారు శ్రీమతి అబ్బు మానస, భర్త: రవీందర్ రెడ్డి గారికి వారి నియమ నిబంధనల ప్రకారం అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

అస్తి యొక్క హద్దులు : తూర్పు: 12-0" వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: బుద్ధారం రోడ్డు వరకు, ఉత్తరం: ప్లాట్ నెం. 7, దక్షిణం: ప్లాట్ నెం. 5 LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వరంగల్ బ్రాంచ్ వారి అనుమతితో..

ఇట్లు **దుస్సా జనార్దన్** అడ్వకేట్
1-7-1246, అడ్వకేట్స్ కాలనీ,
హన్మకొండ. వరంగల్. సెల్: 9849484941

బాధిత కుటుంబానికి పరామర్శ

గణపురం, మార్చి 7 : మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుప్పాల రామారావు కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు కంపాటి కృష్ణమూర్తి, నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మార్త వెంకటరమణయ్య, కోశాధికారి మామిండ్ల చంద్రమౌళి, కార్యదర్శి జూనుతుల రవీందర్‌రెడ్డి, బోనాల శంకర్, జంగిలి సుధాకర్‌రావు, రేగూరి లక్ష్మిరెడ్డి, ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు 8312
- అధికారులతో కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేసే అంశంపై మున్సిపల్, పంచాయతీ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించి, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, వేసవిలో మొక్కల సంరక్షణ చర్యలపై మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత ఇంటి స్థలాలు, లే అవుట్ల క్రమబద్ధీకరణకు జిల్లా వ్యాప్తంగా 8312 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుదారుడికి క్రమబద్ధీకరణ సమాచారం ఇవ్వాలని, సోమవారం మున్సిపాలిటీతోపాటు అన్ని మండలాల్లో దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించి క్రమబద్ధీకరణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా ఈ నెల చివరిలోగా ఫీజు చెల్లింపులో 25శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలి

ప్రతి ఇంటి నుంచి తడి, పొడి వ్యర్థాల సేకరణ జరగాలని, వ్యర్థాలు ఆరుబయట వేస్తే జరిమానా విధించాలని కలెక్టర్ అన్నారు. వ్యర్థాలతో డంపింగ్ యార్డుల్లో వర్మీ కంపోస్టు తయారీ చేసి మొక్కలకు వినియోగించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, చికెన్, చేపలు, మాంసం విక్రయించే వ్యాపారులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు చేయొద్దని నోటీస్ జారీ చేయాలన్నారు. నాన్ వెజ్ వ్యర్థాలు రహదారుల వెంట వేస్తున్నారని, నోటీసులు జారీ చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం జరిమానా విధించాలన్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

దొడ్ల బ్రిడ్జి నిర్మాణానికి రూ. 11కోట్లు విడుదల

ఏటూరునాగారం, మార్చి 7 : మండలంలోని దొడ్ల-మల్యాల గ్రామాల మధ్యలోని జంపన్నవాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 11కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. ఇక్కడ వాగుపై ఉన్న బ్రిడ్జి రెండేళ్ల క్రితం వచ్చిన భారీ వరదలకు కొట్టుకుపోయింది. దీంతో కొండాయి, మల్యాల, ఐలాపూర్, కొత్తూరు గ్రామాలకు వర్షాకాలంలో రవాణా సౌకర్యం నిలిచిపోతున్నది. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు విడుదలపై స్థానికులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

జనరిక్ మందుల షాపులను వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్/ టేకుమట్ల, మార్చి 7 : ప్రజలు జనరిక్ మందుల షాపులను సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం జన ఔషధ దినోత్సవం సందర్భంగా ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. జనరిక్ షాపుల్లో మందులు 50నుంచి60 శాతం వరకు తక్కువ ధరలో లభ్యమవుతాయని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే టేకుమట్ల మండలంలోని వెలిశాల పీహెచ్‌సీలో ప్రజలకు జనరిక్ మందులపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ ఉమాదేవి, వెలిశాలలో డాక్టర్ ఆశాజ్యోతి డాక్టర్ మధురిమ, వైద్య సిబ్బంది విజయ, విద్యాసాగర్, బుచ్చిబాబు, కృష్ణారెడ్డి, చిత్ర, రమేశ్, రేణుక, కృష్ణస్వామి, సారయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

కేన్ మొక్కల ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వు జోన్‌గా ప్రకటించాలి

వెంకటాపూర్, మార్చి 7 : మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల 51ఎకరాల్లోని కేన్ మొక్కల (చాప తీగ బరిగె) ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వు జోన్‌గా కోరుతూ నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎండీ అబ్దుల్‌రజాక్ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అధికారుల అలసత్వంతో 1974లో 51 ఎకరాల ప్రాంతంలో విస్తరించి ఉన్న కేన్ మొక్కలు కాలక్రమేణ పలు కారణాల వలన విస్తీర్ణం తగ్గుతుందన్నారు. దీంతో కేన్ మొక్కలు అంతరించి పోతున్నాయని, దశాబ్దాలుగా రక్షణకు నోచుకోని ఈ ప్రాంతంపై దృష్టిపెట్టి అరుదైన, విలువైన జీవవైవిధ్య ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వు జోన్‌గా ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. అలాగే, కేన్ ప్రాంతం చుట్టూ ట్రెంచ్, పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతంలో కేనోపీ వాక్ పేరుతో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

మూడో రోజు ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్ష

భూపాలపల్లి రూరల్/ములుగురూరల్, మార్చి 7 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న తెలిపారు. జిల్లాలోని 8పరీక్ష కేంద్రాల్లో 1857 మంది విద్యార్థులకుగాను 1756 మంది విద్యార్థులు హాజరయ్యారని, 101 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలు తనిఖీలు నిర్వహించారని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలోని 10పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో డీ చంద్రకళ తెలిపారు. 1991మంది హాజరు కావాల్సి ఉండగా 1879మంది హాజరయ్యారని, 112మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ప్రభుత్వాలు మిర్చి రైతులను ఆదుకోవాలి

మిర్చి కల్లాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగురూరల్, మార్చి 7 : మిర్చి పంట పండించిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సర్వాపురం గ్రామంలోని మిర్చి కల్లాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. మిర్చి పంట సాగుకు ఎకరానికి సుమారు రూ.3లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, కష్టపడి పండించిన రైతు మిర్చిని అమ్ముకుందామంటే సరైన దిట్టుబాటు ధర ప్రభుత్వాలు కల్పించడం లేదని అన్నారు. సన్నరకం మిర్చికి క్వింటాకు రూ.25వేలు, దొడ్డు రకంకు రూ.30వేలు ధర నిర్ణయించి, ఎలాంటి షరతులు, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించకుంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఆయన వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు అప్పాజీ ఐలయ్య, నాయకులు ఆవుల లక్ష్మీనారాయణ, జాజ నర్సింహులు, జాడి శ్రీను, తిరుపతి, భిక్షపతి, నరేశ్, జనగాం చుక్కయ్య, సల్లూరి గణేశ్, భాగ్య శ్రావణ్, గుండెబోయిన సంతోశ్, బాలసాని కనకయ్య, జాజ రాజు, రైతులు ఉన్నారు.

రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అధికారులు

ములుగురూరల్, మార్చి 7 : ధాన్యాన్ని పక్కదారి పట్టించిన రైస్ మిల్లును శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బీ రాంపతి, డిప్యూటీ తహసీల్దార్ సతీశ్, రామ్ చందర్, ఆర్ఐ రమేశ్‌లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా రాంపతి మాట్లాడుతూ మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని అనే రైస్ మిల్లు 2023-24 వానాకాలం, యాసంగి కాలానికి సంబంధించిన సుమారు 604, 628 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా మిల్లును తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా రూ.2,16,98,407విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్క దారి పట్టించినట్లు గుర్తించామని తెలిపారు. మిల్లును సీజ్ చేసి, మిల్లు యజమాని భూక్యా ఉమాదేవిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రేగొండ/చిట్యాల, మార్చి 7 : రేగొండ మండలంలోని పెద్దంపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న 65క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే షాఖాన్ తెలిపారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన పుట్ట జలేందర్, రేగొండ మండలం చిన్నకోడెపాకకు చెందిన కెక్కర్ల సదానందంకు చెందిన టాటా ఏస్‌లో 50క్వింటాళ్లు, అదే విధంగా, చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన ముల్కూరి గణేశ్‌కు చెందిన టాటా ఏస్ వాహనంలో 15క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై షాఖాన్ తెలిపారు. వాహనాలను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే, చిట్యాల మండలంలోని జూకల్ గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రాత్రి కన్నం కుమారస్వామి ఇంట్లో తనిఖీ చేసినట్లు ఎస్సై-2 ఈశ్వరయ్య తెలిపారు. ఈ తనిఖీలో అక్రమంగా నిల్వ చేసిన రూ.30వేల విలువైన 75బస్తాల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. కుమారస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆయన తోపాటు ఏఎస్సై సమ్మిరెడ్డి, సిబ్బంది నాగరాజు, సందీప్ ఉన్నారు.

హనుమాన్ గుడి, విగ్రహ తొలగింపును నిలిపివేయాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి విన్నపం

మంత్రి బండి సంజయ్‌కి వివరిస్తున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, మార్చి 7 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో గల హనుమాన్ దేవాలయంతోపాటు నిర్మాణంలో ఉన్న 45అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని తొలగించకుండా చూడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, గ్రామస్తులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హనుమాన్ గుడిని తొలగిస్తామని చెప్పడంతోపాటు నిర్మాణంలో ఉన్న 45అడుగుల విగ్రహం పనులను అధికారులు ఇటీవల నిలిపివేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి బండి సంజయ్ జాతీయ రహదారి విభాగం అధికారులతో మాట్లాడారు. విగ్రహ నిర్మాణ పనులను అడ్డుకోకుండా పూర్తి చేసేవిధంగా చూడాలని విన్నవించారు. అలాగే, హనుమాన్ గుడి, విగ్రహం తొలగింపును నిలిపివేయాలని బీజేపీ నాయకులు బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, బీఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌కుమార్, తాడూరి రఘు, తాటి కృష్ణ, గండపెల్లి నర్సయ్య, కత్తెర శ్రీనివాస్, కుమ్మరి చంద్రబాబు, ఖాజా పాషా, వావిలాల పోషయ్య ఉన్నారు.

ఆటో బోల్తా .. ఐదుగురికి గాయాలు

ములుగురూరల్, మార్చి 7 : ఆటో బోల్తా పడి ఐదుగురికి గాయాలైన ఘటన ములుగు జిల్లాకేంద్రంలోని గట్టమ్మ దేవాలయం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎనగందుల సంజీవ్ అతని భార్య సుమలతతోపాటు గ్రామానికి చెందిన మామిడిపల్లి ఈశ్వరమ్మ, హర్షం కీర్తి, మామిడిపెల్లి సుకన్యలను ఆటోలో ఎక్కించుకొని పని నిమిత్తం మల్లంపల్లి మండలానికి వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో గట్టమ్మ సమీపంలోకి చేరుకోగానే ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న వారికి గాయాలయ్యాయి. తోటి ప్రయాణికులు వారిని ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ప్రమాదంలో సంజీవ, అతని భార్య సుమలత తీవ్రంగా గాయపడగా ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎంకు తరలించినట్లు తెలిసింది.

అలరించిన ఆర్ట్స్ డే కాంపిటీషన్స్

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

భూపాలపల్లి రూరల్, మార్చి 7 : పట్టణంలోని సెయింట్ పీటర్స్ హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక నైపుణ్యాలను గుర్తించడానికి నిర్వహించిన ఆర్ట్స్ డే కాంపిటీషన్స్ అలరించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూ పాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి ఎంఈవో దేవానాయక్, ట్రినిటీ విద్యాసంస్థలు, సెయింట్ పీటర్స్ స్కూల్ డైరెక్టర్ జాన్ థామస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ పిల్లలను చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జోసెఫ్, బినా మేడం, భోని మేడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేస్తున్న బాదం ప్రవీణ్

సైక్లింగ్ క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

ములుగురూరల్, మార్చి 7 : హైదరాబాద్‌లో నేడు జరుగనున్న రాష్ట్ర స్థాయి సైక్లింగ్ క్రీడలకు జిల్లా నుంచి వెళ్తున్న 24మంది క్రీడాకారులకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ రూ.10వేల విలువ చేసే స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విజయం సాధించిన క్రీడాకారులకు తన వంతుగా స్పోర్ట్స్ సైకిళ్లు బహుమతిగా అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీవైవో తుల రవి, కోచ్ శ్రీరామ్‌నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎలగుందల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

వాజేడు, మార్చి 7 : రైతులపై అలసత్వం వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షుడు మోడెం నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా మండల వ్యవసాయశాఖ అధికారులు బిజినేపల్లి, కృష్ణాపురం, ఇప్పగూడెం గ్రామాలను సందర్శించ లేదని ఆరోపించారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మండల వ్యవసాయశాఖ కార్యాలయానికి వస్తే మధ్యాహ్నం ఒంటి గంట అయినా అధికారులు కార్యాలయానికి తాళం తీయలేదన్నారు. క్షేత్ర పరిశీలన చేయకుండానే మీకు దిగుబడి వచ్చిందట అని, మీ దరఖాస్తులు తీసుకోమని వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏడు ఇసుక లారీలు సీజ్

క్వారీలో తవ్వకాలకు అటవీశాఖ బ్రేక్

అధికారులు సీజ్ చేసిన ఇసుక లారీలు

ఏటూరునాగారం, మార్చి 7 : మండల కేంద్రంలోని అటవీశాఖ చెక్ పోస్టు వద్ద ఏడు ఇసుక లారీలను అటవీశాఖ అధికారులు గురువారం రాత్రి సీజ్ చేశారు. ఏటూరునాగారం ఏకో సెన్సెటివ్ జోన్ పరిధిలో ఇసుక తవ్వకాలు నిషేధం అంటూ అటవీశాఖ అధికారులు రవాణాను అడ్డుకున్నారు. క్వారీలో కూడా తవ్వకాలను నిలిపివేశారు. గత మూడు రోజుల క్రితం ఏటూరునాగారం గ్రామ పరిధిలోని రెవెన్యూ సర్వే నంబర్ 91,92 పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు చేపట్టారు. అయితే అటవీ చెక్ పోస్టు వద్ద అధికారులు వాహనాలు తనిఖీ చేసిన క్రమంలో ఈ క్వారీ ఏకో సెన్సెటివ్ జోన్ పరిధిలో ఉన్నట్లు గుర్తించి ఏడు లారీలను అదుపులోకి తీసుకుని అటవీశాఖ కార్యాలయానికి పంపించారు. క్వారీలో కూడా తవ్వకాలను అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా చట్టప్రకారం టీజీఎస్ ఎండీసీకి డీడీ చెల్లించి వే బిల్లు ద్వారానే లోడింగ్ చేసుకున్నప్పటికీ అధికారులు లారీలను ఆపుతున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. క్వారీ అక్రమమైతే ఇసుక క్వారీని సీజ్ చేయాలే కానీ, తమను ఇబ్బంది పెట్టడం సరికాదని లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

వెంకటాపురం(నూగూరు), మార్చి 7 : రైతులకు నష్ట పరిహారం అందించే వరకు దశల వారి పోరాటం చేస్తామని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు అన్నారు. శుక్రవారం కలిపాక, తిప్పాపురం, కొత్తగుంపు గ్రామాల్లోని మక్కజొన్న పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఎకరానికి రూ.లక్ష20వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇర్పా శ్రీను, సోలం రంగయ్య, పర్మిక కృష్ణ, మడకం చందరావు, సోడి ఎర్రయ్య పాల్గొన్నారు.

202ఎకరాల్లో మక్కజొన్న పంటనష్టం

కన్నాయిగూడెం, మార్చి 7 : మండలవ్యాప్తంగా నకిలీ మక్కజొన్న విత్తనాలు నాటి నష్టపోయిన రైతుల జాబితాను గుర్తించినట్లు ఏవో మహేశ్‌కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన 85మంది రైతులను గుర్తించామన్నారు. 202 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఇంకా దిగుబడి రాకుండా నష్టపోయిన రైతులు ఉంటే వారి వివరాలను రైతువేదిక వద్ద ఏఈవోకు తెలుపాలని సూచించారు.

రైతులకు పరిహారం అందించాలని ఏఈవోకి వినతి

వాజేడు, మార్చి 7 : మండలంలోని పలు గ్రామాల్లో మక్కజొన్న పంట సాగుచేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రైతులతో కలిసి ఏఈవో జాఫర్‌కు వినతిపత్రం అందజేశారు. నష్టపోయిన రైతులకు ఆయా కంపెనీల నుంచి లక్షరూపాయల నష్టపరిహారం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జెజ్జరి దామోదర్‌రావు, కుర్సం ప్రవీణ్, శాంతకుమారి, కృష్ణబాబు పాల్గొన్నారు.

నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

కృష్ణ కాలనీ, మార్చి 7 : రానున్న వేసవికాలం దృష్ట్యా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీటి పైపులైనుకు మరమ్మతు చేయ నున్నట్లు భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు (శనివారం) ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు

మహదేవపూర్/ఏటూరునాగారం, మార్చి 7 : మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్, అధ్యాపకులు డా. శ్రీనివాస్, డా.రాజు, డా.రజిత, రవీందర్, మున్నయ్య, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ రేణుక, ఐటీడీఏ జీసీడీవో సుగుణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, కస్తూరిబాయి మహిళా మండలి వృద్ధాశ్రమ వ్యవస్థాపకురాలు కొమురగిరి సామ్రాజ్యం, అధ్యాపకులు వెంకటయ్య, నవీన్, జ్యోతి, సంపత్, మున్నీ, జీవవేణి, రమేశ్, శేఖర్, సుమలత, అభిలాష్, భావన, భాస్కర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలపై వైద్యాధికారి ఆరా

వాజేడు, మార్చి 7 : మండలంలోని కొంగాల గ్రామంలో ఫీల్డ్‌స్టాఫ్, ఆశ కార్యకర్తలతో కలిసి గ్రామంలో శుక్రవారం వైద్యాధికారి అల్లి మధుకర్ పర్యటించారు. అనారోగ్య బాధితులను గుర్తించి వారితో మాట్లాడారు. ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య మిత్ర ఫోన్ నంబర్ వారికి తెలిపినట్లు వైద్యబృందం తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం ఛాయదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు జీపీ కార్మికుల వినతి

గోవిందరావుపేట, మార్చి 7 : పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో జవహర్‌రెడ్డికి జీపీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నూకల కృష్ణ, శ్రీను, రాజయ్య, మల్లయ్య, ఉప్పలయ్య, చంద్రశేఖర్, శంకర్, సాంబయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో స్టార్టర్ దగ్ధం

మహదేవపూర్, మార్చి 7 : మండల పరిధిలోని కుదురుపల్లి పల్లె ప్రకృతి వనంలో ప్రమాదం తప్పింది. శుక్రవారం ప్రకృతి వనంలో కోతులు భీభత్సం సృష్టించడంతో మోటార్ విద్యుత్ తీగలు షార్ట్‌సర్క్యూట్‌కు గురై స్టార్టర్ కాలి బూడిదైంది. గమనించిన సిబ్బంది మంటలు ఆర్పారు. కోతుల కారణంగా మొక్కలు ధ్వంసమవడమే కాకుండా, మొక్కలకు నీరందించే క్రమంలో తమపై దాడి చేసి గాయపరుస్తున్నాయని సిబ్బంది వాపోతున్నారు. కోతుల బెడద నుంచి తమను కాపాడాలని కోరుతున్నారు.

నాచారంలో అగ్ని ప్రమాదం

మల్హర్, మార్చి 7 : మండలంలోని నాచారం గ్రామంలో శుక్రవారం ఓ వ్యక్తి ఇంటి చుట్టూ ఉన్న చెత్తను తగలబెట్టడానికి నిప్పు పెట్టాడు. వీచిన గాలి వల్ల ఓ నిప్పురవ్వ గ్రామపంచాయతీ ఆవరణలోని జామాయిల్ తోటలో ఎండిన ఆకులపై పడడంతో ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో భూపాలపల్లిలోని ఫైరింజన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఫైరింజన్‌తో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ములుగురూరల్, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మహర్షి కళాశాలలో శుక్రవారం మహిళా చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ మహిళల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, ఉచిత న్యాయం సైతం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, ఏజీపీ బాలుగు చంద్రయ్య, కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంకు ఉద్యమకారుల పోస్ట్ కార్డులు

మహదేవపూర్, మార్చి 7 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు పోస్టు కార్డులు రాశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పింఛన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ అయాబొద్దీన్, ఉద్యమకారులు మేసినేని వెంకటేశ్వరరావు, పేరాల కేశవరావు, కొరిపెల్లి ప్రశాంత్‌రావు, మేసినేని గోపాల్‌రావు, ఠాకూర్ రమేశ్‌సింగ్, కొరిపెల్లి రామకృష్ణ, కృష్ణారావు, మేసినేని దేవేందర్, పిడుగు సమ్మయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ట్రైబల్ జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వాలి

ఏటూరునాగారం, మార్చి 7 : ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు వృత్తిలో శిక్షణ ఇచ్చి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాను కలిసి విన్నవించారు. ఆయా జిల్లాల కలెక్టర్ల అనుమతి తీసుకుని డీపీఆర్‌వోతో సమన్వయం చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేసి అందిస్తే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని పీవో హామీ ఇచ్చినట్లు అధ్యక్షుడు బానోత్ వెంకన్న తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ వరంగల్‌లో ఇంట్లో ఉండి పనిచేయుటకు భార్య, భర్తలు కావలెను. జీతం ఇద్దరికి కలిపి 18,000/- + ఉచిత రూమ్, ఉచిత కరెంట్ సంప్రదించండి. సెల్: 9849910111.
NTW-17524

CHANGE OF NAME
I, **HAFSA KULSUM** R/o. H.No.30-2-968, Nehrunagar, Madikonda Village, Kazipet Mandal, Hanumakonda Dist., 506 142, My name Changed from **GAJAWELLI SHIRISHA** to **HAFSA KULSUM** for all purposes.

పేరు మార్పు
నా పేరు **లిక్కి నాగరాజు,** గ్రామం గాంధీనగర్, ఇంటి నెంబర్ 7-179/2, మండలం గోవిందరావుపేట, ములుగు జిల్లా వాసిని. పిన్ కోడ్ : 506347. నా కుమార్తె పేరు ఇంతక ముందు **లిక్కి వైష్ణవి** అని ఉన్నది. ఈ పేరును **లిక్కి ఆశ్రీతగా** మార్చబడినది. కుమార్తె వయసు 10 సంవత్సరాలు.

WANTED
★OT-TECHNICIANS (Exp.), PHARMACY (Exp.), LAB-TECHNICIANS (Exp.), DHOBI Worker & Computer Operators. Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm.
NTW-488

WANTED TEACHERS
★WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

★**లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్** పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565